

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గురువారం,23 అక్టోబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు




తాటిక నారాయణరావు



సపోటా తోటలో మైనర్ బాలికతో మాజీ కౌన్సిలర్ నారాయణరావు

## కీచక మాజీ కౌన్సిలర్

# నీచపు దుశ్చర్య

### మైనర్ బాలికపై లైంగిక దాడి

- దేహశుద్ధి చేసిన మైనర్ విద్యార్థిని బంధువులు
- గురుకుల వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని ధర్నా
- కీచకుడు టిడిపి మాజీ కౌన్సిలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- గురుకులం నుంచి మైనర్ విద్యార్థినిని తీసుకువెళ్ళి సపోట తోటలో లైంగిక దాడి
- అమ్మను చంపేస్తానని బెదిరించి... ఇలా పలుమార్లు అమానుష ఘటన

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

కాకినాడ జిల్లా తునిలో రెచ్చిపోయిన కామాంధుడు టిడిపి మాజీ కౌన్సిలర్ తాటిక నారాయణరావు.. గురుకులంలో ఎనిమిదో తరగతి చదువుతున్న అభం శుభం తెలియని మైనర్ బాలికను బయటకు తీసుకువచ్చి బండిపై బాలికను సపోటా తోటలోకి తీసుకువెళ్ళి... బట్టలు తీసి లైంగికదాడికి పాల్పడ్డాడు ఈ వృద్ధ కామాంధుడు.ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వృద్ధుడు ఇలా రెండోసారి బాలికను తీసుకురావడంతో గమనించిన స్థానికులు ఈ దుశ్చర్యను వీడియోగా చిత్రీకరించి..కామాంధుడు నారాయణరావును నిలదీశారు. ఇదేం పని అని ప్రశ్నించారు. వారిని టిడిపి మాజీ కౌన్సిలర్ అంటూ బెదిరించడంతోపాటు, తాము ఎస్సీ కులం అని ఎదురుతిరిగాడు. ఇంత దారుణానికి ఆ వృద్ధ మాజీ కౌన్సిలర్ ఒడిగట్టడంతో..ఈ వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా హల్‌చల్ చేయడంతో... విద్యార్థిని బంధువులు, తల్లిదండ్రులు, తాత నానమ్మలు గురుకులం చేరుకున్నారు.ఈ ఘోరంపై వివరాలు తెలుసుకున్నారు. గురుకులం బయట ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం జరగాలని,వార్డెన్‌ని సస్పెండ్ చేయడంతోపాటు,కీచకుడు నారాయణరావుపై కఠినచట్టాలతో చర్యలు తీసుకోవాలని నినదించారు. కొందరు యువకులు నారాయణావును చితకబాదారు. ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరుగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని, మైనర్ విద్యార్థినికి న్యాయం చెయ్యాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

- మిగతా 2 లో..

## మానవాళికి మొక్కలు
# ప్రాణాధారం

- చెట్లను సంరక్షించుకోవాలి
- కాలుష్యాన్ని తగ్గించాలి
- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన మంత్రి సుభాష్





**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :** మానవాళి మనుగడకు చెట్లే ఆధార మని, వాటినిమనం ఎల్లప్పుడూ పరిరక్షించు కోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్‌వాసంశెట్టిసత్యం జన్మదినం సందర్భంగా స్థానిక పసలపూడిజంక్షన్‌నుంచి వి.ఎస్.ఎం కళాశాల వరకు జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ 70వసంతాల జన్మదిన వేడుక సందర్భంగా పలుసామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగాఒక్కో వసంతానికి గానుఒక మొక్క చొప్పున 70మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటితే వాతావరణ కాలుష్యం తగ్గి హరిత వనం ఏర్పడుతుందన్నారు.

- తరువాయి 2లో..

## భారీగా తగ్గిన బంగారం

-ఒక్క రోజులోనే రూ.3,380 తగ్గుదల



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్న బంగారం బుధవారం భారీ తగ్గుదలను నమోదు చేసింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర బుధవారం ఉదయం పది గంటల సమయానికి 3,380రూపాయలు తగ్గి రూ.1,27,200కు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర 3,100తగ్గి1,19,690కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో మంగళవారం ఔన్స్

- తరువాయి 2లో..

## ఉద్యానవనాలు మరింత ఆహ్లాదకరంగా
# తీర్చిదిద్దేందుకు చర్యలు

– జిల్లా కలెక్టర్ షాన్మోహన్



జిల్లా కలెక్టర్ షాన్మోహన్ (ఫైల్ ఫోటో)

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ఉద్యానవనాలను ప్రజలకు మరింత ఆహ్లాదకరంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేబడుతున్నామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్మార్ట్ సిటీస్ మిషన్‌లో భాగంగా 2016లో కేంద్ర ప్రభుత్వం కాకినాడను స్మార్ట్ సిటీగా ఎంపిక చేయడం ద్వారా నగర అభివృద్ధికి నూతనదిశలో అడుగులువేశామనిఆయన తెలిపారు. అందులో భాగంగా ఉద్యానవనాలు,పార్కులు ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం జరిగింది.ఈ అభివృద్ధి ఫలాలు నిరంతరం ప్రజలకు అందాలంటే పార్కుల సద్వినియోగం మరియు సమర్థమైన నిర్వహణ అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈదిశగా, ఉద్యానవనాల నిర్వహణ బాధ్యతలను కార్పొరేట్ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలకు సామాజిక బాధ్యతగా ఇవ్వాలనే ఆలోచన దూరదృష్టి కలిగిన నిర్ణయం అని ఆయన తెలిపారు. ఈ విధానం ద్వారా పార్కుల్లో ఎగ్జిబిషన్ ప్రాంగణాలు, ఫుడ్ కోర్ట్‌లు,నెట్ క్రికెట్, గో–కార్ట్ ట్రాక్స్,

- తరువాయి 2లో..

## వసతి గృహాలలో పిల్లల సంరక్షణపై
# జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ కీర్తి చేకూరి,జిల్లా వసతి గృహాలలో ఉండే పిల్లల విషయంలో అన్ని వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదు అని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహాల నుండి పిల్లలను పంపేముందు, పిల్లల సంరక్షణలో భద్రతను గరిష్టంగా నిబంధిస్తూ, బంధువుల వివరాలు, తగిన ఆధారాలు ముందుగా నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారితో పంపవలసినది అని స్పష్టం చేశారు. ఇటీవల నగరంలో చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో, హాస్టల్ వార్డెన్‌కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్తో సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతోందని కూడా వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తులో, వసతి గృహాల్లో నిర్లక్ష్యం గమనించబడక

- తరువాయి 2లో..

# కీచక మాజీ కౌన్సిలర్ నీచపు దుశ్చర్య


మైనర్ బాలిక మామ్మ



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** తుని గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై టిడిపి మాజీ కౌన్సిలర్ నారాయణరావు పథకం ప్రకారం పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ప్రతీసారీ లాగే బుధవారం గురుకులం నుంచి బాలికను మాయమాటలు చెప్పి...సమీప సపోటా తోటలోకి తీసుకునివెళ్ళి దారుణానికి ఒడిగట్టేందుకు ప్రయత్నిస్తుండగా... ఈ దుశ్చర్యను దూరం నుంచి చూస్తూ దగ్గరకు వచ్చి వీడియో తీస్తూ ప్రశ్నించారు స్థానికులు. దాంతో తాను మాజీ కౌన్సిలర్ అంటూ రెచ్చిపోయాడు. బాత్‌రూమ్‌కి వెళితే తోడుగా ఉన్నానని ఎదురుదాడికి దిగాడు. స్థానికులు అస్సలు ఇక్కడికి ఎందుకు వచ్చారు, స్కూల్ డ్రస్‌లో ఉన్న మైనర్ బాలిక బట్టలు ఎందుకు తీసావు అంటూ పోలీసులను పిలుస్తామని అడ్డుకున్నారు. బెదిరించి మైనర్ బాలికను బండిలో కూర్చో బెట్టుకొని తీసుకుని వెళ్ళిపోయాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో పూర్తిగా వైరల్ అవ్వడంతో బాలిక బంధువులు మాజీ కౌన్సిలర్‌ని పట్టుకొని దేహశుద్ధి చేశారు. పోలీసులు అడ్డుకొని కీచకుడిని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. నిందితుడిని కాపాడుతున్నారంటూ మైనర్ బాలిక బంధువులు ధర్నాకు దిగారు. కాకినాడ జిల్లాలో ఈ ఘటన సంచలనంగా మారింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అసలు వాస్తవాలు బయటకు తవ్వనున్నారు.

# జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్‌కు గ్రీన్ సిగ్నల్

**– ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తి ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అనపర్తి రైల్వే స్టేషన్ కు జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్. అనపర్తి రైల్వే స్టేషన్ నుండి అటు విశాఖపట్నం గానీ, ఇటు విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు నిత్యం వేలాది మంది వ్యాపార కలాపాల కోసం అనపర్తి రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. అయితే అటు రాజమండ్రి ఇటు సామర్లకోటలకు 26 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉండడం చేత ఈ స్టేషన్ కి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లు తక్కువ సంఖ్యలో హాల్ట్ సౌకర్యం ఉండడంతో ప్రయాణికులు తరచుగా ఇబ్బంది పడుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గెలిచిన మరుక్షణమే జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎంపీ పురందేశ్వర కలిసి ఢిల్లీ వెళ్లి రైల్వే మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. వాళ్లు దపాలుగా రైల్వే శాఖకు సదరు విషయాన్ని నివేదించారు. కాకపోతే అటు సామర్లకోటకు గానీ ఇటు రాజమండ్రి కి గానీ కేవలం 25 కిలోమీటర్ల దూరంలో మాత్రమే అనపర్తి రైల్వే స్టేషన్ ఉండడం చేత సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ కి మరొక హాల్టివ్వడం అంత చిన్న విషయం కాదు. క్లిష్టతరమైన పని అది. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ఎమ్మెల్యే నల్లమిల్లికి వెన్నతో పెట్టిన విద్య. ఇచ్చిన మాట కోసం ఎందాకైనా వెళ్లే తత్వం అయనది. పట్టు వదలని విక్రమార్కుడిగా నిత్యం జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కోసం పురందేశ్వరి సహకారంతో ప్రయత్నాలు కొనసాగిస్తూనే వచ్చారు. తను నియోజకవర్గ ప్రజల కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఆయన తన ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. ఎట్టకేలకు గంగను తెచ్చిన భగీరథుని వలె ఎమ్మెల్యే నల్లమిల్లి తన ప్రయత్నంలో అపూర్వ విజయం సాధించారు. వైఎస్ఆర్సిపి అధికారంలోనుగా సాధించలేని పనిని స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సాధించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో అనపర్తి రైల్వేస్టేషన్లో జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కానుంది.

# మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం

**– బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుం బాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్ కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. బాణా సంచా తయారీ కేంద్రంతో పాటు పేలుడు పదార్థాలను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారులు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమయంలో ఈ పేలుడు జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు జరిగిందని స్పష్టం చేశారు. ఈ తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలేదని సీఎంకు వివరించారు. కంట్రోల్ రూమ్ ద్వారా భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణా సంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చే ముందు ఆ తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు. అలాగే బాణా సంచా తయారీలో వినియోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీ వివరాలు ఆన్ లైన్ లో ఉండేలా చూడాలని సూచించారు. నిబంధనలు ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్టు కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బాణాసంచా ప్రమాద ఘటనలో మృతి చెందిన వారికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరరావు చొరవతోటే బాధిత కుటుంబాలకు పరిహారం అందుతుందని, నల్లమిల్లి కృషి, అందించిన సాయం మరువలేనిదని అన్నారు. త్వరలోనే పరిహారం అందుతుందని అన్నారు.

# మానవాళికి మొక్కలు ప్రాణాధారం

మొదటిపేజి తరువాయి

ఒకేసారి 70 మొక్కలను ట్రీ గార్డ్ రక్షణతో నాటడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మంత్రి సుభాష్తో కలిసి మొక్కలు నాటారు. తన పుట్టినరోజున పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు మొక్కలు నాటేకార్యక్రమంకూడాతల పెట్టామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పచ్చదనం –పరిశుభ్రత కు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియలు కొనసాగిస్తామనిఈసందర్భంగా వెల్లడిం చారు. ఇప్పటికే నిరుపేదలకు బడ్డీ కొట్లు అందచేత, పలు చోట్ల అన్నదానాలు, ఆస్పత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ, విద్యార్థులకుపుస్తకాలు పంపిణీతదితరకార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఏఈ సునీల్, ఎస్కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు, ఉండవిల్లి శివ, కె.గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, సంపత్ సత్యనారాయణమూర్తి, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పలువురు కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటారు. తొలుత పసలపూడి జంక్షన్‌లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# భారీగా తగ్గిన బంగారం

మొదటిపేజి తరువాయి

(31.10 గ్రాములు) ధర తగ్గడం వల్లే బంగారం ధరల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ల బంగారం ధరం ఏకంగా 245 డాలర్లు క్షీణించింది.

4097 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు వెండి కూడా ఔన్స్ ధర 3.9 డాలర్లు తగ్గి 48.39 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి ధరలు కిలోకు దాదాపు రెండు వేలు తగ్గి 1.80 లక్షలకు చేరుకున్నాయి.

# ఉద్యానవనాలు మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

మొదటిపేజి తరువాయి

ఎమ్యూజ్‌మెంట్ రైడ్స్, బంపర్ కార్స్ వంటి వివిధ సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా వచ్చే ఆదాయం ద్వారా ప్రజలకు వినోదం కలిగించడం మాత్రమే కాకుండా, నగర పాలక సంస్థ ఆదాయం కూడా పెరుగుతుంది అని కలెక్టర్ తెలిపారు.

కాకినాడ నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి ప్రజలు, సంస్థలు, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి దిశలో తీసుకుంటున్న ప్రతి అడుగు నగర భవిష్యత్తును మెరుగుపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వసతి గృహాలలో పిల్లల సంరక్షణపై జిల్లా కలెక్టర్ హెచ్చరిక

మొదటిపేజి తరువాయి

పోయినప్పటికీ,ఆడపిల్లలు,వసతిగృహాల్లో ఉండే పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్, ఈ హెచ్చరికల ద్వారా, వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తత, జాగ్రత్త మరియు బాధ్యతా దృక్పథంతో విధులు నిర్వహించాలి అని ఆదేశించారు. ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యే విధంగా,పిల్లల భద్రతను మరింతబలపరచడంఅని తెలిపారు.

# క్వారీలో ప్రాణాలు కోల్పోయినగిరిజనుడు మృతిపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలి

- అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి క్వారీని సీజ్ చేయాలి
- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గొంటువానిపాలెం నల్లగొండ మెటల్ క్వారీలో ప్రాణాలు కోల్పోయిన గిరిజనుడు మృతిపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలని, అలానే అక్రమంగా కార్య నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి క్వారీని సీజ్ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. రంపచోడవరంనియోజకవర్గం పరిధిలో అడ్డతీగల మండలం, గొంటువాని పాలెం, నల్లకొండ మెటల్ క్వారీలో రోజువారి కూలిగా పనిచేస్తున్న గంగంపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిపై మట్టిపడి మృతిచెందిన సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వైర్ నిర్వహి ంచాలని, చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని,లీజ్ అయిపోయినప్పటికీ కూడా అక్రమంగా బీనామీ పేర్లతో నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, గిరిజన సంఘం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు బుధవారం డిమాండ్ చేశారు. రోజువారి కూలిగా పనిచేస్తున్న ఒక గిరిజనుడు మృతికి కారకులైన వారి పైన అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,తక్షణమే క్వారీని సీజ్ చేయాలని, జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు.

గొంటువనిపాలెం, నల్లకొండ మెటల్ క్వారీ అక్రమ మైనింగ్ ఫారెస్ట్ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుస్తుందని దీని మీద ఇప్పటికే అనేక వివాదాలు నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కానీ,రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం,పలు అనుమానాలు తావిస్తుందన్నారు. మైనింగ్ అధికారులు,అక్రమ మైనింగ్ దారులకు సహకరిస్తున్నారని అందుకో సమే గిరిజన చట్టాలు విరుద్ధంగా లీజ్ కాల పరిమితి అయిపోయి నప్పటికీ ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని గండికోడుతూ మైనింగ్‌ని దర్జాగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు.ఆక్రమ మైనింగ్ ద్వారా గిరిజన ప్రాంతంలో కోట్లు కొల్ల గొడుతున్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్లు వేయడానికి మాత్రం ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం, అలాగే మైనింగ్ అధికారులు జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించాచారు.

# నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధి చేయండి

- ప్రాజెక్ట్స్ ఈడీతో చర్చించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం విజయవాడలో ఏ.పి.టి.డి.సి ప్రాజెక్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యం.శేషగిరిని బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు.రానున్న సంక్రాంతికి ఆత్రేయపురం వద్ద నిర్వహించనున్న జాతీయస్థాయి బోట్ ఫెస్టివల్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ఈసారి జాతీయస్థాయిలో పడవలపోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజక వర్గంలో లొల్ల లాకుల వద్ద టూరిజం అభివృద్ధి మరియు వాడపల్లిలో రివర్‌ఫ్రంట్ రిసార్టుల నిర్మాణంతో పాటు వాడపల్లి,మందపల్లి, పలివెల,ర్యాలి మొదలైన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.నియోజకవర్గంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలనుకలుపుతూ బస్సులు ఏర్పాటు,కొరకు అనుమతులు, టూరిజం అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు.

# డీఆర్ చెల్లింపులో వాయిదాలు సరికాదు



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఒక కిస్తీ కరువుబత్యం అక్టోబర్ నెల వేతనం నుండే నగదుగా పొందేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు సంఘ సమావేశం లో ప్రభుత్వానికి క్రుతజ్ఞతలు తెలియజేశారు, అయితే గత ఇరవై ఒక్క నెలల బకాయిలు వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి ఆపై ఏడాది (2027) ఫిబ్రవరి వరకు నాలుగు వాయిదాలుగా చెల్లిస్తాననడం విశ్రాంత ఉద్యోగుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ధర్మరాజు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే మరో మూడు కిస్తీలు బకాయిలున్నాయి, ప్రస్తుత డీ ఆర్ చెల్లించే లోపు మరో మూడు విడతలు పేరుకు పోతాయి, చాలా మంది పండువటాకులు (విశ్రాంతి ఉద్యోగులు) రాలిపోతున్నాయి, ప్రభుత్వం అల్పాదాయ, అణగారిన వర్గాల సంక్షేమం కొరకు ఏటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తోంది, ప్రజల కోసం ముప్పైఏళ్ళ పైబడి ప్రభుత్వ పథకాలను అమలుచేయుటలో నిరంతరం శ్రమించిన సంగతి ప్రభుత్వానికి తెలియనిదికాదు, ప్రజల సంక్షేమం మాదిరిగా విశ్రాంత ఉద్యోగులను పరిగణనలోనికి తీసుకోవాలి, వృద్ధాప్యంలో వైద్య, ఇతర ఖర్చులతో వచ్చే పెన్షన్‌కు ఖర్చులకు పొంతన లేకుండా ఉంది, కావున పెన్షనర్ల కరువు బత్యం కిస్తీలను వాయిదాల పద్ధతిలో కాకుండా నగదుగా చెల్లించాలని ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది, ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, కోశాధికారి ఉర్రింకల సత్యనారా యణ, ప్రొఫెసర్ ఐ.వి.సుబ్బారావు, నల్లి విజయమోహన్, విన్నకోట సాంబశివరావు, డిఎజెబి ప్రసాద్, బండారు రవీంద్ర, రంగా రావు, కేశవరావు, అప్పారావు, సుబ్బారావు, సూర్యారావు, సత్యనారా యణ, బొమ్మా రాములు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఎస్.జి.ఎఫ్ క్రీడాపోటీలు





**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్:** విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలోని స్థానిక మహారాణి కళాశాల నందు బుధవారం మండల కోఆర్డినేటర్ మట్టా సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడాపోటీలలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో కబడ్డి, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా, చెస్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు వరసాధనం, సుబ్బారావు, గోపాలకృష్ణ, మండలంలోని పలువురు పిడిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన కాయకల్ప టీమ్ సభ్యులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని బుధవారం కాయకల్ప క్వాలిటి అసెస్‌మెంట్ టీమ్ సభ్యులు తనిఖి చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఆసుపత్రి ఆవరణతో పాటు పరిసరాలు, రికార్డులను, రోగులకు అందుతున్న సేవలను, వారు తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆర్.ఉమా మహేశ్వరి, కాయకల్ప అసెస్‌మెంట్ నోడల్ ఆఫీసర్ వి.శ్రీవిద్య, పలువురు వైద్యులు, హెడ్ సిస్టర్ రమాదేవి, ఫార్మసిస్ట్ కమల కుమారి, పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే కార్మిక హక్కుల సాధన



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** సిఐటియు ఏలేశ్వరం మండలం జనరల్ బాడీ సమా వేశం స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయంలో సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలంటే ఐక్య పోరాటాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా అన్నారు. కార్మికులకు పనికి తగ్గ వేత నం ఇవ్వకపోగా పనిగంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం అన్యాయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేతనాలు గత 15 నెలలుగా పెరగకుండా తటస్థంగా ఉన్నాయని కానీ ధరలు విపరీతంగా పెరిగాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలకు కాలుష్యానికి హానికరమైన డేటా సెంటర్లను దేశంలో రాష్ట్రంలో ఆహ్వానించడం అన్యాయం అన్నారు.

అక్టోబర్ 25,26 పెద్దాపురంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు.అనంతరం మండల కన్వీనింగ్ కమిటీ ఎన్నిక కావడం జరిగింది. కన్వీనర్‌గా కాకరపల్లి సునీత, కో.కన్వీ నర్లుగా కెఆదినారాయణ,ఎన్.అమలావతి, ఎం.అంజి, కె.భవాని ,సత్యవేణి, పి.రాంబాబు, ఎస్. వరలక్ష్మి ,జయరాం ,విజయ కుమార్ రాజు ,గండేటి వేణుబాబు,పి సోమరాజు ఎన్నిక కావడం జరిగింది.


సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# రైతుకు తప్పని తిప్పలు

- అకాల వర్షంతో ముప్పు
- చేతికి అందిన పంట నోటికి అందేనా?- అయోమయంలో రైతన్నలు
- గిట్టుబాటు ధరకు ప్రభుత్వం వైపు ఎదురుచూపు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికంది వరకు రైతు కంట కన్నీరే కనపడుతుంది. రైతే దేశానికి వెన్నెముక అన్న మాటలు మూటలుగానే మిగిలిపోతున్నాయి. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రైతుల కష్టాలను తీర్చే నాయకుడు కానరావడం లేదని రైతులు వాపోతున్నారు. కష్టపడి ఒరి నాట్లు మొదలుకొని వరి కోత వరకు ఎకరానికి సుమారు 30 వేల రూపాయలు ఖర్చు పైబడి పెట్టిన పంట చేతికి ఎంత ఉందో లేదో అని ఆందోళన చెందడం తప్పడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత పొలాల ఉన్న రైతులు కష్టాలు పడుతుంటే మరి కవులు రైతులు కవులు చెల్లించి పంట పెట్టుబడి పెట్టి వ్యవసాయ సాగు చేస్తుంటే ప్రకృతి వైపరీత్యానికి బలవుతున్నారు. దాంతో రైతులు అప్పులు ఊబిలో దిగిపోవడం తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన గండేపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో కాకినాడ జిల్లా లో మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేశారు. అయితే మండలంలో 68 10 ఎకరాలు వరి పంట వేయగా 5 60 ఎకరాలు వరి పంటను ఇప్పటికే యంత్రాలతో కోసి ధాన్యం కొనుగోలుదారులకు రైతులు అమ్ముకున్నారు. మిగిలిన పంటను దక్కించుకుందామనే సరికి అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతూ అందిన కాడికి యంత్రాలతో వరి కోతలు కోస్తూ కొనుగోలుదారులకు అమ్ముకుంటున్నారు. దళారీల పుణ్యమా అని బస్తా ధాన్యం 1400కే కొనుగోలు చేయడం శోచనీయం. దళారులు దాటికి రైతులు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. మరోపక్క వ్యవసాయ అధికారులు ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడంతో ఏం చేయాలో తెలియక దళారులకు దొరికిపోతున్నారు. అకాల వర్షంతో మండలంలో రైతులు పంట చేతికిచ్చే సమయానికి వస్తున్న వర్షాలకు దిక్కు తోచని స్థితిలో ఉన్నామని పలువురు రైతులు విచారణ చేస్తున్నారు.గండేపల్లి మండలం తాళ్లూరులో రైతులు అకాల వర్షంతో ధాన్యం ఆరబెట్టే టైం లేక వేణ వెంటనే రైతు కొనుగోలుదారుల (దళారులు) కు అమ్మి వచ్చిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఏ రకంగా చూసిన రైతులు పరిస్థితి దయానియంగా ఉందని ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఎకరాకు 30 వేల నుండి, 35 వేల వరకు ఖర్చు అవుతు ందని పంట నష్టం, సరైన గిట్టి బాటు ధర లేక ఇబ్బందులు పడుతు న్నాం. అప్పులు చేసి వ్యవసాయం చేయడం వల్ల అప్పు మిగులుతు న్నాయి. రైతు పుట్ట అప్పారావు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అకాల వర్షాలతో ప్రకృతి వైపరీత్యాలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. గతంలో బస్తాకు 1600 నుండి 18 వందల వరకు గిట్టుబాటుదారు ఉండేదని 1400 రూపాయలకే దళారీకు అమే పరిస్థితి నెలకొంది. రైతు కోండ్రు చిన్న రైతులు ధాన్యం కొనుగోలు సెంటర్లకు ఆరబెట్టి దాన్యం తీసుకురావాలి. సాధారణ ధాన్యం 100 కేజీలు 23 69, 75 కేజీలు ఒక వెయ్య 777గా గ్రేట్ ఏ 2399, 75 కేజీలు ఒక వెయ్య 799 నిర్ణయించడం జరిగింది. రైతులు గమనించగలరు.దళా రీల చేతిలో మోసపోవద్దు అని మండల వ్యవసాయ అధికారిని తెలిపారు.

## వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చొల్లంగి సత్యగిరి నియామకం



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజ కవర్గం ధవళేశ్వరం గ్రామానికి చెందిన యువ నాయకుడు చొల్లంగి సత్యగిరిను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకట న విడుదల చేసింది. ఈ నియామకంపై పార్టీ నేతలు, కార్యకర్తలు సత్యగిరికి అభినం దనలు తెలుపుతూ, పార్టీ బలపర్చడంలో ఆయన పాత్ర కీలకమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చొల్లంగి సత్యగిరి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పార్టీకి శక్తివంచన లేకుండా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కు, రాజమహేంద్రవరం రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం సహాయనిది పేదలకు వరం

- సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన కంటిపూడి సునీత రమాదేవికి 36,278 రూపాయలు, గోకవరం మండలం గాదేలపాలెం గ్రామానికి చెందిన పీత రాజేశ్వర్ కి 71834 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఎవరికైనా సహాయం అందించేందుకు ముందుంటారని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కోట్లాది రూపాయలు తీసుకువస్తున్నారని వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికి సహాయం అందుతుందని నవీన్ అన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, బీసీ నాయకులు పిలా మహేష్, క్లస్టర్ ఇంచార్జి బస్తా చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం ప్రభుత్వాసుపత్రి ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆగ్రహం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలు నిర్లక్ష్యం వల్ల దుర్గా అనే బాలింత మృతి చెందడం, పుట్టిన ఆడబిడ్డ కన్ను ఒక చేయి పని చెయ్యకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ యునైటెడ్ ఈస్ట్ గోదావరి జిల్లా చైర్మన్ వెంకటేశ్వరరావు ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ కో కన్వీనర్ మణికుమార్ బాధిత కుటుంబం సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబం చెప్పిన వివరాలు ప్రకారం వైద్యురాలు నిర్లక్ష్యం వల్లే బాలింత దుర్గా మృతి చెందిందని, పుట్టిన ఆడబిడ్డ కూడా కన్ను చేయి పనిచేయకుండా జీవచ్ఛవం గా చేసేశారని వెంకటేశ్వరరావు మండి పడ్డారు. హై రిస్క్ పేషెంట్ అని తెలిసినా వైద్యురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ప్రభుత్వం వెంటనే ఈ విషయం పై స్పందించి బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, పుట్టిన ఆడబిడ్డకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సంఘటన పై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎన్ హెచ్‌ఆర్ సి తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తోట సుధీర్, జ్యోతుల నవీన్, జిల్లా అధికారులు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణలో కాకినాడ జిల్లా మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేయడం జరిగింది. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జిల్లా వ్యవసాయ అధికారి, డిఎం సివిల్ సప్లై, డిసిఓ, డిఎస్ఓ, ఆర్డిఓ, పెద్దాపురం, ఏడిఏ జగ్గంపేట, గండేపల్లి మరియు జగ్గంపేట వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, జగ్గంపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అడపభరత్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సన్నరకం ధాన్యానికి క్వింటాలకి 2389/- మరియు గ్రేడ్ ఏ ధాన్యానికి 2369/ కుంటాలకి చెల్లించడం జరుగుతుందని సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ చెప్పారు. రైతుల తన ధాన్యాన్ని శుభ్రం చేసుకుని ఆరబెట్టుకుని తేమ శాతం 17% కంటే తక్కువ ఉండేలాగా తయారు చేసుకుని రిక్రూట్మెంట్ సెంటర్లో ఎక్కువ ధరకు అమ్ముకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. రైతులకు సేవ చేసే భావంతో అధికారులు ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటించాలని అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా సులువైన పద్ధతులను తయారుచేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని జ్యోతుల నవీన్ కోరారు. రైతులకి తేమ శాతమే పెద్ద సమస్య అని వర్షాకాలం పంట ఆరబెట్టడం కష్టమవుతుందని కాబట్టి రైస్ మిల్లుల్లో డ్రయర్స్ ఏర్పాటు చేసి తేమ ధాన్యాన్ని కూడా కొనే లాగ చర్యలు తీసుకోవాలని పలు రైతులు అధికా రుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులకి అవసరమైతే డ్రైవర్లను మార్కెట్ కమిటీల్లో ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కాబట్టి రైతులు తేమ శాతం గురించి పడుతున్న ఇబ్బందులు తీరతాయని సివిల్ సప్లై చైర్మన్ సుధీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం జెడ్ రాగంపేట రైతు వెంకట్రావుకు ప్రభుత్వ పథకం అయిన డ్రోన్ 80% సబ్సిడీ పై మంజూరున అయిన డ్రోను అందజేశారు. గండేపల్లి మండలం తాళ్లూరు లో ఉన్న గండేపల్లి ఎఫ్ పి ఓ వారి సిబ్బంది జీవ ఎరువులు, మందులపై ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు, కూటమి నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 87 లక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 35 రోజులు కాలానికి రూ.1 కోటి 87 లక్షల 33 వేల 329 లు; బంగారం 47 గ్రాములు; వెండి 1 కేజీ 240 గ్రాములు; పలు విదేశీ కరెన్సీ నోట్లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, తనిఖీ అధికారి అసిస్టెంట్ కమిషనర్ డి.సురేష్ బాబు, రామలింగేశ్వరరావు, ఈవోలు పి.వి.వి.ఎస్.కామేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# దాతృత్వం, సేవా గుణం గొప్ప వరం

**- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శం**
**- సేవే సత్యం**
**- సేవే నిత్యం పురస్కారాలు ప్రధానం చేసిన మంత్రి సుభాష్**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** నేటి సమాజంలో దాతృత్వం, సేవా గుణం కలిగి ఉండడం గొప్పవరమని, ఆ దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పేర్కొన్నారు.స్థానిక లయన్స్‌క్లబ్ కళ్యాణ మండపంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిర్వహించిన సేవే సత్యం..సేవేనిత్యం పురస్కార్ -2025 కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజసేవే పరమావధిగా భావిస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు, వితంతువులకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలుకోసం జాబ్ మేళాలో నిర్వహించి తమవంతు పాత్రను పోషిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. సమాజం నుంచి మనం ఏమి పొందామని కాకుండా సమాజానికి మనం తిరిగి ఏమి ఇచ్చాం అనే ఆలోచన గొప్పదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం పే బ్యాక్ టు ద సొసైటీ నినాదం అన్నారు. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలని ఈ అవార్డులు ప్రధానం చేయడం ఆనందకరమన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్‌వాసంశెట్టి సత్యం మాట్లాడుతూసాటివారికష్టాల్లో సహాయపడటంలో ఉన్న సంతృప్తి మరి ఎక్కడా దొరకదు అన్నారు. రామ చంద్రపురం నియోజవర్గం ప్రజలు రుణం తీర్చుకునే అవకాశం సామా జిక సేవల ద్వారా కలిగిందన్నారు.ఇకనుంచి ప్రతి ఏటా తన పుట్టిన రోజున అక్టోబర్20న ఈఅవార్డులప్రధానోత్సవం కొనసాగిస్తామన్నారు. అందరినీ ప్రేమించు .. అందరినీ సేవించు .. ఎప్పుడూ సాయం చేయి.. ఎవరిని బాధించకుఅనేమానవత్వపు సందేశాలతో ముందుకు సాగుతా మని వెల్లడించారు.జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తసంబంధీకులు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో సేవే కర్తవ్యంగా సొంత నిధులను వెచ్చించి ఎంతోమందికి దారి చూపుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందరికి ఆదర్శం అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాము ఎప్పుడు అండగా ఉండి వెన్ను దన్నుగా నిలుస్తామన్నారు. సత్యం వాసంశెట్టి ట్రస్టు సేవలు నియోజవర్గ పేదలు పాలిట వరమన్నారు. అనంతరం సమాజానికి పలు రూపాల్లో సేవలు అందిస్తున్న ఐదుగురు ప్రతిభావంతులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం చేసారు.

అవార్డు గ్రహీతలు వీరే..రాజా కాకర్లపూడి నరసరాజు మాజీ మున్సిపల్ చైర్మన్, వెల్ల కామెర్ల మందును ప్రజలకు అందిస్తూ సేవలు అందిస్తున్న గుండుభోగుల లక్ష్మణరావు, నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ (జనసేన ఇన్చార్జి), కొప్పిశెట్టి శ్రీకృష్ణసాయి (రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు), అంగవైకల్యాన్ని అధిగమించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎన్నికైన కసిరెడ్డి సత్తిబాబును, ఆయనకు అన్నీ తానై నడిపించిన సోదరుడు సురేష్‌ను అవార్డులతో మంత్రి సుభాష్ జ్ఞాపికలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు పాల్గొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సభలో కొనియాడారు.

# రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

**- అదనపు కమిషనర్ సుధాకర్ హెచ్చరిక**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో రోడ్లపై చెత్త వేస్తే కఠినంగా జరిమానాలు విధించనున్నట్లు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ హెచ్చరించారు. బుధవారం ఆయన నగరం లోని పలు డివిజన్లలో పర్యటించి శానిటేషన్ నిర్వహణను పరిశీలిం చారు. అలాగే కాకినాడ జగన్నాథపురంలోని చంద్రిక థియేటర్ వద్ద కల్వర్ట్ పై స్లాబ్ లేక ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన అదనపు కమిషనర్ తక్షణమే అధికారులకు కల్వర్టుపై స్లాబ్లు వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇళ్ల నుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడేయకుండా తప్పనిసరిగా పారిశుద్ధ్య కార్మికులకు అందజే యాలని సూచించారు. ఇకపై ఎవరు రోడ్డుపై చెత్త వేస్తే వారికి జరి మానా విధించడం జరుగుతుందని సుధాకర్ హెచ్చరించారు. నగర శుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. డంపింగ్ యార్డ్ వద్ద నెలకొన్న సమస్యలను ఆయన అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే త్రాగునీటి సాంద్రతను పరీక్షించి, ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. సంజీవ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్ కార్యకలాపా లను కూడా ఆయన పరిశీలించారు. అల్పాహారం నాణ్యతగా లేదని పలు వురు అదనపు కమిషనర్ సుధాకర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్ర మంలో హెల్త్ ఆఫీసర్ డా.పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్లు రాం బాబు, నాయుడు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై జరిగిన అత్యాచార యత్నం ఘటనపై జ్యోతుల నవీన్ కుమార్ తీవ్ర ఖండన

**- బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, తునిలోని జగన్నాథగిరి గురుకుల పాఠశాల విద్యార్థినిపై జరిగిన అత్యాచార యత్నం ఘటనను టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ తీవ్రంగా ఖండించారు. ఘటనపై తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆగ్రహాన్ని, దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తోందని, ఈ అమానుష అఘాయిత్యానికి పాల్పడిన తాటిక నారాయణరావు చర్యను పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. "తప్పు చేస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు. సభ్య సమాజం తలదించుకునేలా, 'తాత'నని చెప్పి బాలికను లోబరుచుకోవడానికి ప్రయత్నించిన ఈ నీచమైన చర్యను ఎట్టి పరిస్థితుల్లోనూ సహిం చబోము. ఈ ఘటన జరిగిన వెంటనే, కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించింది. పోలీసులు నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ వేగవంతమైన చర్యలు మహిళలు, బాలికల రక్షణ పట్ల మా ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తు న్నాయి" అన్నారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. చిన్నారి సురక్షితంగా ఉందని, ఆమెకు కౌన్సెలింగ్ మరియు అన్ని రకాల సహాయ సహకారాలు అధికారులు అందిస్తున్నారన్నారు. బాధిత బాలి కకు అండగా మా బాధ్యతగల ప్రభుత్వం పూర్తి సహాయాన్ని అందిస్తుందన్నారు. బాధితురాలైన ఆ చిన్నారికి మరియు ఆమె కుటుంబానికి అవసరమైన వైద్య, మానసిక, న్యాయ సహాయాన్ని ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఈ కేసు విచారణ వేగవంతంగా జరిగి, నిందితుడికి అత్యంత కఠిన శిక్ష పడేలా చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇటువంటి నీచమైన ఘటనలకు పాల్పడిన వారిపై రాజీపడకుండా, కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటిస్తున్నాను అన్నారు. ఈ దారుణానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న బాలిక బంధువులు, ప్రజలందరి భావోద్వేగాలను మేము గౌరవిస్తాము. వారికి న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని తెలియజేస్తున్నాను అన్నారు.

## ట్రంప్ సుంకాలకు లొంగిపోయిన మోదీ

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామ్‌భూపాల్**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎడాపెడా విధిస్తున్న సుం కాలు విషయంలో కేం ద్రంలోని మోదీ ప్రభు త్వం పూర్తిగా లొంగి పోయిందని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామ్ భూపాల్ అన్నారు. బుధవారం పెద్దాపురం పట్టణంలోని యాసలపు సూర్యారావు భవనంలో ట్రంప్ సుంకాలు - భారత్‌పై ప్రభావం అనే అంశంపై కాకినాడ జిల్లా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రామ్‌భూపాల్ మాట్లాడుతూ భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాలు దేశంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, రాష్ట్రంలోని వస్త్ర, రొయ్యలు, ఔషదాలు తదితర రంగాలకు తీవ్ర నష్టాలు వస్తాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సినిమాల మీ సుంకాల దెబ్బ పడిందని, భారత్ నుండి అమెరికా వెళ్ళి చదువకునేవారిపైన ఈ ప్రభావం తీవ్రంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి నష్టం కలిగించే విధానాలను అమెరికా ప్రవేశపెడుతున్నా మోదీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్, సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, బాలం శ్రీనివాస్, గరగపాటి పెంటయ్య, డి.సత్యనారాయణ, వీరబాబు, తాడిశెట్టి గంగ, పద్మ, అప్పన్న, దారపురెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి బుధవారం హైదరాబాద్, అమీర్‌పేటకు చెందిన అనాపు మురళిమోహన, దివ్య దంపతులు, కుటుంబ సభ్యులు రూ.1,00,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు స్వామివారి దర్శనం చేయించి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## మంత్రి దుర్గేష్‌కు ధన్యవాదములు తెలిపిన పెరవలి మండల జనసేన నాయకులు



పెరవలి, మేజర్ న్యూస్ : నిడదవోలు నియోజకవర్గ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యురాలిగా కాకరపర్రు గ్రామానికి చెందిన సంగీత పార్వతి నాగేశ్వరావు నియమించిన నిడదవోలు శాసనసభ్యులు, మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలులో వారి కార్యాలయం నందు పెరవలి మండల జనసేన నాయకులు, కాకరపర్రు కూటమి నాయకులతో వెళ్లి అక్టోబర్ 22వ తేదీ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఎంసి డైరెక్టర్గా నియమితులైన సంగీత పార్వతి నాగేశ్వరరావు తనపై నమ్మకం ఉంచి డైరెక్టర్ గా నియమించినందుకు మంత్రి దుర్గేష్‌కు ధన్యవాదములు తెలియజేసి మంత్రి దుర్గేష్‌ను నాయకుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పెరవలి మండలంలో జనసేన బలంగా ఉందని, సంస్థగతంగా మరింత పటిష్టం చేసి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అందరూ విజయం సాధించేలా కృషి చేయాలనీ మండల నాయకులును కోరారు.ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి, జనసేన పెరవలి మండల సీనియర్ నాయకులు సంగీత నాగు, నందిప చక్రవర్తి, అనుకూల శ్రీను, శక్తిబాబు, వీరవల్లి శ్రీను కూటమి నాయకులు పెన్మత్స మధు, సిరిగినీడి శేషగిరి, కోనా అంజి, సాయి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో బినామీ పేర్లతో అక్రమ క్వారీలు





**- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం**
**- కూలి మృతిపై ఎంక్వయిరీకి**
**ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా బినామీ పేర్లతో నిర్వహిస్తున్న మెటల్, ఇతర క్వారీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నల్ల కొండ క్వారీలో కూలీ చనిపోయిన సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వైరీ నిర్వహించాలన్నారు. అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి క్వారీని సీజ్ చేయాలని డిమాండ్ చేసారు. చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని,ఈసంఘటనపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేసారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో అడ్డతీగల మండలం గొంటువాని పాలెం, నల్లకొండ మెటల్ క్వారీలో రోజువారి కూలీగా పనిచేస్తున్న గంగంపాలెం గ్రామానికి చెందిన కొండదొర తెగకు చెందిన మురద చిన్నయ్య దొర మట్టి పెల్లలు పడి చనిపోయిన సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వైర్ నిర్వహించాలన్నారు. చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని, లీజ్ అయిపోయినప్పటికీ అక్రమంగా బీనామీ పేర్లతో నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారి కూలీగా పనిచేస్తున్న ఒక గిరిజనుడు మృతికి కారకులైన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, తక్షణమే క్వారీని సీజ్ చేయాలని, జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొంటువానిపాలెం, నల్లకొండ మెటల్ క్వారీలు అక్రమ మైనింగ్ ఫారెస్ట్ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుస్తుయని, దీని మీద ఇప్పటికే అనేక వివాదాలు నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం, రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గిరిజన నాయకులు అనుమానం వ్యక్తం చేశారు. మైనింగ్ అధికారులు అక్రమ మైనింగ్ దారులకు సహకరిస్తున్నారని, అందుకోసమే గిరిజన చట్టాలకు విరుద్ధంగా లీజ్ కాల పరిమితి అయిపోయినప్పటికీ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండికోడుతూ మైనింగ్ చేసి దోచుకెళ్తున్నారని, దీని మీద ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఆక్రమ మైనింగ్ ద్వారా గిరిజన ప్రాంతంలో కొంతమంది వ్యాపారులు కోట్లు కొల్లగొడుతున్నారని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్లువేయడానికి మాత్రం ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా ప్రభుత్వం, మైనింగ్ అధికారులు జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# పెట్రేగిపోతున్న గంజాయి ముఠా








**- లారీ డ్రైవర్‌పై విచక్షణారహితంగా దాడి**

**కాకినాడ, మేజర్ న్యూస్ క్రైం :** కష్టపడి కాసేపు కునుకు తీద్దామనుకున్న లారీ డ్రైవర్‌ను గంజాయి సేవించిన యువకుడు విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయాలు పాలయ్యాడు. కాకినాడ జిల్లా సూరంపాలెం రోడ్‌లో డ్రైవర్ తన వాహనాన్ని ఆపి కాసేపు మిశ్రమిస్తున్న సమయంలో గంజాయి తీసుకున్న యువకుడు డ్రైవర్‌ను లేపి తనకు డబ్బులు కావాలని అడగడంతో లేవు అని సమాధానం చెప్పినందుకు ఆ యువకుడు ముందుగానే తనతో తెచ్చుకున్న కత్తితో డ్రైవర్‌పై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచి పారిపోయాడు. గాయాలపాలైన డ్రైవర్ తమ యూనియన్ నాయకులకు చెప్పడంతో హుటాహుటిన గాయపడిన డ్రైవర్‌ను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. అనంతరం లారీ యూనియన్ నాయకులు సోషల్ మీడియా ద్వారా డ్రైవర్లను అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడపడితే అక్కడ లారీని ఆపి విశ్రమించొద్దని, అలాగే దారిలో ఎవరైనా అనుమానితులు ఆపిన ఆగవద్దని, మితిమీరిపోతే దగ్గరలో ఉన్న పోలీసులకు తెలియజేయమని, అలాగే ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి హైవేలపై నిఘాను పెంచి ఇటువంటి నేరాలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులను కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేయాలి





**- సీఐ శేఖర్ బాబు**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నీ వేదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పఎస్ ఎం సి చైర్మన్ మారే సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో "డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా యువత మేలుకో - భవిష్యత్తు మలుచుకో - డ్రగ్స్‌ని వదులుకో" అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ శేఖర్ బాబు, ఎస్సై కేవీ రమణారెడ్డి పాల్గొన్నారు. స్కూల్ హెచ్ ఎం వి.మురళీకృష్ణ అధ్యక్షత వహిస్తూ మేమందరం పిల్లలకి ప్రతిరోజు వారి భవిష్యత్తు గురించి మంచి విషయాలు చెప్తూ ఉంటామని అధికారికంగా పోలీస్ డ్రెస్‌లో ఉండి చెప్తే పిల్లలు ఆలోచనలు మార్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఎస్సై కెవి.రమణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువుకునే వయసులో చదువుకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలు చెప్పే మాటను వినాలని అన్నారు. ఎంఈఓ-2 శ్రీనివాసరాజు మాట్లాడుతూ పిల్లలకి తరచూ ఇటువంటి కార్యక్రమాలు పెడితే క్రమశిక్షణతో పాటుగా చదువుపై ఎక్కువ శ్రద్ధ ఏర్పడతాదని మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అభినందించారు. సీఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ సైబర్ నేరాలకి పాల్పడేవారు మనకి కనిపించకుండానే మీ తల్లిదండ్రుల అకౌంట్ లో నుండి డబ్బులు డ్రా చేస్తారని ఇటువంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి, ఇలా జరిగినప్పుడు 1930కి ఫోన్ చేయాలి అన్నారు. భౌతికంగా పరువు ప్రతిష్టతకు సంబంధించి ఫొటోస్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫేస్బుక్, ట్విట్టర్లో ప్రొఫైల్‌లో మీ ఫొటోస్ ముఖ్యంగా బాలికలు ఫొటోస్ పెట్టుకోకూడదని దానివల్ల అనేకమైన అనర్థాలకు గురవుతారన్నారు. ఈ వయసులో మొబైల్స్ వాడడం మంచిది కాదు, అంతేకాకుండా 18 సంవత్సరాల లోపు పిల్లలు డ్రైవింగ్‌కి దూరంగా ఉండాలని, ఈలోపు పిల్లలు డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ చేసిన పిల్లలకు 1000, తల్లిదండ్రులకు 1500, బండి ఎవరి పేరు మీద అయితే ఉందో వారికి 2500 రూపాయలు జురుమానా వేస్తామని చెప్పారు. డ్రగ్స్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, దానిని రవాణా చేసిన సేవించిన 14 నుండి 20 సంవత్సరముల వరకు జైలు శిక్ష, కాబట్టి పిల్లలు ఈ మత్తుపానీయాలకు దూరంగా ఉండాలని, అంతేకాకుండా బయట పోకిరి కుర్రవాళ్ళు స్కూల్లో చదువుతున్న మీకోసం వస్తే ఇద్దరినీ శిక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కే.ఈశ్వర్ రెడ్డి, కె.రాంప్రసాద్, సర్వారాయుడు, దెబోరాగ్రేస్, సత్యవతి, ఒకేషనల్ టీచర్స్, మహిళా పోలీస్ నాగరత్నం, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిఆర్పి ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై దాడి యత్నంపై ఎంపీ సానా సతీష్ బాబు ఆగ్రహం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తుని రూరల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటనపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ తుని ఘటన తనను ఎంతగానో కలిచివేసిందన్నారు వేసింది అన్నారు. తునిలోని సంబంధిత అధికారులను సంప్రదించి సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో కూడా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని సూచించారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, ఎంతటి వారైనా సరే ఉపేక్షించరాదని ఎంపీ సానా సతీష్ బాబు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాలికకు మానసిక ధైర్యం కల్పించేలా కౌన్సిలింగ్ అందించాలని అధికారులను ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో ఎంపీ మాట్లాడుతూ "ఇలాంటి ఘాతుక చర్యలకు పాల్పడే ఎవ్వరినీ కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, కఠినమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

## గిరిజన మహిళా ఇంటి నిర్మాణానికి జమాల్ ఖాన్ సామాగ్రి వితరణ




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని కారంగూడెం గ్రామానికి చెందిన కారం లాలమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు గతంలో గాలి దుమారానికి కూలిపోవడంతో ఇల్లు లేక అనేక ఇబ్బందులకు గురైంది. ఈ విషయాన్ని జమాల్ ఖాన్‌కు కారం లాలమ్మ తన పరిస్థితిని వివరించి ఇంటి నిర్మాణా నికి సహాయం చేయవలసిందిగా కోరింది. దానికి ఆయన స్పందించి బుధవారం కారం లాలమ్మ ఇంటి నిర్మాణానికి కావల సిన సిమెంటు రేకులు ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఎండి జహంగీర్, కమిటీ సభ్యులు కమిటీ పి.సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కొమరం భీమ్ జయంతి



**చింతూరు, మేజర్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో కొమరం భీమ్ 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేసారు. తొలుత కొమరం భీమ్ చిత్రపటానికి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం అసఫ్ జాహి నిజాం నవాబ్ కు వ్యతిరేకంగా పోరాడిన అదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమరం భీమ్ అనీ, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా పద్ధతిలో పోరాడారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ కొమరం భీమ్ 'జల్, జంగల్, జమీన్' (నీరు, అటవీ, భూమి) అనే నినాదంతో అదిలాబాద్ జిల్లాలోని ఆదివాసులను సమీకరించి సాయుధ పోరాటం చేసారన్నారు. ఆయన చేసిన పోరాటం ఆదివాసి హక్కుల కోసం జరిగిన ఉద్యమాలకు చిహ్నంగా నిలిచిందన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాటాడుతూ ఆదివాసుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అమరుడు కొమరం భీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.శైలజ, ఆర్.మౌనిక, ఎం.ఆనంద్, కె.లక్ష్మి ప్రసన్న కుమారి తదితర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోటరీ గోల్డ్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై విద్యార్థులకు శిక్షణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ మరియు వైద్యుల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక విద్యాంజలి స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సిపిఆర్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కళ్యాణ చక్రవర్తి, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారిలు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం స్కూల్ సిపిఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ట్రస్ట్ రామకృష్ణ పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగ గిస్తూ ఆపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడేందుకు ఇటువంటి శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దీని ద్వారా హృదయంపై ఏ విధంగా చేతులతో నిర్వహించాలో వాటిని సవివరంగా విపులీకరించడమే కాక ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు. పాఠశాల స్థాయిలో 9 మరియు 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని శిక్షణ రూపంలో ఇవ్వడం ద్వారా పరిసర ప్రాంతాలలో ఎటువంటి సంఘటనలు ఏర్పడినప్పుడు ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా వారిని ప్రాణాపాయము నుండి కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ ట్రస్టు రామకృష్ణ అన్నారు. ఐఆర్సిఎఫ్, ఐఎస్సిసిఎం మరియు ఐఎంఏ వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో పిల్లలకు నిర్వహిస్తున్నామని అందుకు స్కూల్ యాజమాన్యం అందిస్తున్న సహకారానికి ధన్యవా దాలు తెలుపుకున్నారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహించారు. పిల్లలకు ఈ అవగాహన కార్యక్రమం నేర్పించడం ద్వారా వారి తల్లిదండ్రులకు కూడా ఆపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తుల పట్ల ఎలా వ్యవహరించాలో అవగాహన కలుగుతుందని అందుకే వైద్యుల సహకారంతో పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు రొటేరి యన్స్ కూడా సిపిఆర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని డాక్టర్ గోపీనాథ్ వివరించారు. కార్యక్రమాల్లో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సామవేద శ్రీనివాస్, ఇండియన్ రేసిపిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్.సి. చక్ర రావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ బ్రాంచ్ సభ్యులు క్లబ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ చక్రవర్తి, శ్రీనివాస్, చిరంజీవి రెడ్డి, విద్యాంజలి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నాలుగు గంటల పాటు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులకు మరియు టీచర్స్కు డాక్టర్ ట్రస్ట్ రామకృష్ణ అద్భుతంగా నిర్వహించారు.

# అమరవీరుల పోరాట ఫలితమే ఆదివాసీ హక్కులు





– కొమరం భీం జయంతి కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆదివాసీ అమరవీరుల పోరాట ఫలితమే రాజ్యాంగంలో ఆదివాసులకు హక్కులు–చట్టాలు అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఆదివాసీ పోరాట అమరవీరుడు కొమరం భీమ్ 124వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో భూమి, నీరు, అడవి, అందులోని సంపద పూర్తిగా ఆదివాసీలే అనుభవించాలని, అవన్నీ ఆదివాసుల హక్కు అని నిజం నవాబు గుండెల్లో రైలు పరిగెత్తించిన మహావీరుడు కొమరం భీమ్ అన్నారు.

జమీందారులకు పెత్తందారులకు వ్యతిరేకంగా కొమరం భీమ్ ఉద్యమించడం జరిగిందన్నారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో కొమరం భీమ్ అలుపెరగని పోరాటం చేసాడని, వారి పోరాట స్ఫూర్తిని ఆశయ సాధనని కొనసాగించడం కోసం, భవిష్యత్ తరాలు మనగడం కోసం, ప్రస్తుత ఆదివాసి తరాలు ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. కొమరం భీం లాంటి స్వతంత్ర సమరయోధులు వల్లనే భారత రాజ్యాంగంలో జైపాల్ సింగ్ ముండా చొరవతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదివాసులకు ప్రత్యేక హక్కులు కల్పించి వాటి రక్షణకు చట్టాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఆదివాసి అమరవీరుల పోరాట ఫలితంగా ఆదివాసులకు దక్కిన రాజ్యాంగ ఫలాలు అందరిని ద్రాక్షగాని మిగులుతున్నాయని దీనికి కారణం పాలకులు ప్రభుత్వ అధికారులని ఆయన విమర్శించారు. ఆదివాసీల చట్టాలు అమలు కోసం హక్కులు కల్పించడం కోసం, విద్య ఉద్యోగ ఉపాధి ఫలాలు ఇవ్వడం కోసం, రక్షణ భద్రత కోసం, ఆదివాసీల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐటిడిఏ) ఆదివాసులకు ఉపయోగపడకుండా నాన్ ట్రైబల్స్ అభివృద్ధి సంస్థలుగా మారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఈకార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్, కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్, నాయకులు యలగడ్డ నాగేశ్వరావు, మేక శ్రీను, మూలపర్తి ఈశ్వర్, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోతవరంలో :దేవీపట్నం మండలం పోతవరం గ్రామంలో కొమరం భీం 124 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోండు బొబ్బిలి కొమరం భీం చిత్రపటానికి ఆదివాసీ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారత్ ఆదివాసి పార్టీ దేవీపట్నం మండల అధ్యక్షులు చవలం విద్యాసాగర్ మాట్లాడుతూ కొమరం భీం స్ఫూర్తితో నేటి తరం ఆదివాసీ యువతీ యువకులు షెడ్యూల్డ్ ప్రాంత సంస్కృతి పరిరక్షణ కోసం, నిధులు, నీళ్లు, నియమకాలు ఆదివాసీలకే దక్కాలని శాంతియుత ఐక్య పోరాటాలకు, మలిదశ ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.

షెడ్యూల్డ్ ప్రాంతంలోని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తక్షణమే స్పందించి టి.ఏ.సి ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ప్రకటిం చాలని,అలాగే 35 ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు మరియు ఉపాధి అవకాశాలు స్థానిక ఆదివాసీలకు మొదటి ప్రయారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆదివాసీలంతా భవిష్యత్తులో ఓటు బ్యాంకుతో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మరియు శరభవరం, దేవారం ఎంపీటీసీ సభ్యులు తుర్రం జగదీష్ దొర, కారం రంగారావు దొర, కారం సత్యనారాయణ దొర, మడకం కృష్ణ దొర, కుంజం అబ్బులు దొర, చవలం వెంకాయమ్మ, తాటి గంగాభవాని, కారం శ్రీనివాస్ దొర మొదలైనవారు పాల్గొన్నారు.

# అమరవరపు లత జ్ఞాపకార్థం నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా గౌరీదేవిపేట గ్రామానికి చెందిన తిరుపతి బోడమ్మ (80) అనారోగ్యంతో అకాల మరణం పొం దారు. ఆ కుటుంబం నిరు పేద కుటుంబం. తిరుపతి బోడమ్మ దశదిన కర్మలకు గాను నేను వున్నాను అంటూ ముందుకు వచ్చి తన వంతు సహాయంగా టీడీపీ గౌరీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు చినరాము, ఆమె సతీమణి కౌసల్య, ఆయన సతీమణి అమరవరపు లత జ్ఞాపకార్థం 3 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తిరుపతి బోడమ్మ కుటుంబ సభ్యులకు బుధవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి బోడమ్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గౌరీదేవి పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన నేను వున్నాను అంటూ ముందుకు వచ్చి తనకు ఉన్నదాంట్లో సహాయాన్ని అందిస్తున్నాడు అని, ఇలాంటి సేవ గుణం వున్న వ్యక్తి మా గ్రామ పంచాయతీ పరిధిలో వున్నడటం మా గ్రామ పంచాయతీ ప్రజలు చేసుకున్న అదృష్టం అని, మా కుటుంబ సభ్యులు అమరవరపు చినరాముకు ఋణపడి ఉంటామని, అయిన గురించి ఎంత మాట్లాడిన తక్కువే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర భద్రరావు, మల్లెల లక్షణ రావు, కోలూరి వెంకట చారి, బుడగం హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన దళిత నాయకుడిని కఠినంగా శిక్షించాలి

–పిడిఎస్యు విజృంభణ డిమాండ్




జగ్గంపేట, మేజర్న్యూస్ : తుని నియోజకవర్గ జగన్నా థగిరి గురుకుల బాలికల పాఠశాలలో చదువుకుంటున్న 13 ఏళ్ల విద్యార్థిని దళిత నాయకుడు, టిడిపి కౌన్సిలర్, తాటిక నారాయణరావు బయటకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడడం చాలా దుర్మార్గమైన చర్యని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్ అన్నారు. బుధవారం జగ్గంపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని విద్యార్థినిపై తాత వరసైన తాటిక నారాయణరావు ఆ బాలికను బయటికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడడం చూస్తుంటే ఆ దుండగుడు ఎంత కామాంధుడో ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు. అసలు ముక్కు ముఖం తెలియని వారిని హాస్టల్ లోపలకి పంపించి , విద్యార్థినిని బయటకు పంపిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుని, విచారణ చేపట్టి, సస్పెండ్ చేసి, అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు . కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత నెలలో గోకవరం, రాజమహేంద్రవరం ఇప్పుడు తుని ,అభం శుభం తెలి యని విద్యార్థులపై, బాలికలపై ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. ఈ అగాయిత్యాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని ఆయన విమర్శించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు రాజు, సురేష్లు పాల్గొన్నారు.

## ఆటల పోటీల ఎంపికలను ప్రారంభించిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి



**అనపర్తి,మేజర్న్యూస్ :** అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనపర్తి నియోజకవర్గం & మండలం మరియు తూర్పుగోదావరి జిల్లా స్థాయి అండర్–14&17బాలబాలికల ఆటల పోటీలు& ఎంపికను మరియు వాలీబాల్,కబడ్డీ,కోకో క్రీడా మైదానాలను యువ నాయకులు నల్లమిల్లి మనోజ్రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల వల్ల అనేక లాభాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణరక్షణకే భద్రతా నియమాలు - ట్రాఫిక్ సిఐ



**కాకినాడ, మేజర్ న్యూస్ క్రైం :** ప్రతిఒక్కరి ప్రాణరక్షణకే భద్రతా నియమాలు ఏర్పరచడం జరిగిందని కాకినాడ ట్రాఫిక్–1 సీఐ ఎన్.లక్ష్మీ రమేష్ పేర్కొన్నారు. బాలాజీ చెరువు సెంటర్ నందు ఉన్న పీఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ట్రాఫిక్ రూల్స్పై అవగాహనలో భాగంగా పలు చట్టాలపై వివరించారు. హెల్మెట్ వాడకం, ఈవ్ టీజింగ్ మరియు సైబర్ నేరాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల రూపంలో చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.కిషోర్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకు తప్పని తిప్పలు..అకాల వర్షంతో ముప్పు



**చేతికి అందిన పంట నోటికి అందేనా?**
**అయోమయంలో రైతన్నలు ..రైతులకు అప్పుల ఉబేనా?**
**గిట్టుబాటు ధరకు ప్రభుత్వం వైపు ఎదురుచూపు**

**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** ఆరుకాలం శ్రమించి పండించిన పంట చేతికంది వరకు రైతు కంట కన్నీరే కనపడుతుంది.రైతే దేశానికి వెన్నెముక అన్న మాటలు మూటలుగానే మిగిలి పోతున్నాయి. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రైతుల కష్టాలను తీర్చేనాయకుడు కానరావడం లేదని రైతులు వాపోతున్నారు. కష్టపడి ఒరి నాట్లు మొదలుకొని వరి కోత వరకు ఎకరానికి సుమారు 30 వేల రూపాయలు ఖర్చు పైబడి పెట్టిన పంట చేతికి ఎంత ఉందో లేదో అని ఆందోళన చెందడం తప్పడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత పొలాల ఉన్న రైతులు కష్టాలు పడుతుంటే మరి కవులు రైతులు కవులు చెల్లించి పంట పెట్టుబడి పెట్టి వ్యవసాయ సాగు చేస్తుంటే ప్రకృతి వైపరీత్యానికి బలవుతున్నారు. దాంతో రైతులు అప్పులు ఊబిలో దిగిపోవడం తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన గండేపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో కాకినాడ జిల్లా లో మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేశారు. అయితే మండలంలో 68 10 ఎకరాలు వరి పంట వేయగా 5 60 ఎకరాలు వరిపంటను ఇప్పటికే యంత్రాలతో కోసిధాన్యం కొనుగోలు దారులకు రైతులు అమ్ముకున్నారు. మిగిలిన పంటను దక్కించుకుందామనే సరికి అకాల వర్షంతో రైతులు ఇబ్బందులు పడుతూ అందిన కాడికి యంత్రాలతో వరి కోతలు కోస్తూ కొనుగోలుదారులకు అమ్ముకుంటున్నారు. దళారీల పుణ్యమా అని బస్తాధాన్యం 1400కే కొనుగోలు చేయడం శోచనీయం.దళారులు దాటికి రైతులు ఏంచేయాలో తెలియకతలలు పట్టుకుంటున్నారు. మరోపక్క వ్యవసాయ అధికారులు ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడంతో ఏంచేయాలో తెలియక దళారులకు దొరికిపోతున్నారు. అకాల వర్షంతో మండలంలో రైతులు పంట చేతికిచ్చే సమయానికి వస్తున్న వర్షాలకు దిక్కు తోచని స్థితిలో ఉన్నామని పలువురు రైతులు విచారణ చేస్తున్నారు.గండేపల్లి మండలం తాళ్లూరులో రైతులు అకాల వర్షంతో ధాన్యం ఆరబెట్టే టైం లేక వేణ వెంటనే రైతు కొనుగోలుదారుల (దళారులు) కు అమ్మి వచ్చిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. ఏ రకంగా చూసిన రైతులు పరిస్థితి దయానియంగా ఉందని ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.



**ఎకరాకు 30 వేల నుండి,35 వేల వరకు ఖర్చు అవుతుందని పంట నష్టం, సరైన గిట్టి బాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నాం. అప్పులు చేసి వ్యవసాయం చేయడంవల్లఅప్పు మిగులుతున్నాయి**

**- రైతు పుట్ట అప్పారావు**

**ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అకాల వర్షాలతో ప్రకృతివైపరీత్యాలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. గతంలో బస్తాకు 1600 నుండి 18 వందల వరకు గిట్టుబాటుదారు ఉండేదని 1400 రూపాయలకే దళారీకు అమే పరిస్థితి నెలకొంది.**

**- రైతు కోంద్రు చిన్న**

**రైతులు ధాన్యం కొనుగోలు సెంటర్లకు ఆరబెట్టి దాన్యం తీసుకురావాలి. సాధారణ ధాన్యం 100 కేజీలు 2369,75 కేజీలు ఒక వెయ్య 777గా నిర్ణయించడం జరిగింది.రైతులు గమనించగలరు.దళారీల చేతిలో మోసపోవద్దు.**

**- మండల వ్యవసాయ అధికారి**

# రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో...క్యాన్సర్ చికిత్స అందుబాటులో

**- జిజిహెచ్‌లో క్యాన్సర్ చికిత్స**
**- 10 కేజీల భారీ ట్యూమర్ తొలగింపు**
**- తొలి దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చు : కలెక్టర్ కీర్తి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలు భయపడకుండా క్యాన్సర్ నిర్ధారణ,చికిత్సకోసం ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్,రాజమండ్రిలోఅందచేస్తున్న వైద్యసేవలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. “ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇప్పుడు క్యాన్సర్ చికిత్సకు పూర్తిసదుపాయాలుఉన్నాయి. ప్రారంభదశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా జయించడం సాధ్యం.ప్రజల్లో అవగాహన పెంచి, ప్రతిఒక్కరూఆరోగ్య పరీక్షలుచేయించుకునే అలవాటు పెంపొందించుకోవాలి” అని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. గతఏడాది కాలంలో 150మందికి పైగారోగులకు కీమోథెరపీ చికిత్స విజయవంతంగా అందించబడింది. అదనంగా 300మందికి పైగా రోగులు మందులు, కౌన్సిలింగ్ ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం సర్జికల్ అంకాలజీ మరియు ఇతర అనుబంధ సేవలు GTGHలో అందుబాటులో ఉన్నాయి. “ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్, మరియు తగిన వైద్య సేవలు అందిస్తున్నాం. రోగులకు మానసిక ధైర్యం కల్పిస్తూ సమగ్ర వైద్య సహాయం అందించడం మాలక్ష్యం.రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినఓ.పివార్డు నం.45లో నమోదు చేసుకొని సేవలు పొందవచ్చు” అని డా.డి.సమీరా మరియు డా.స్పందన తెలిపారు.ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్, రాజమండ్రి – ఓ.పి వార్డు నం.45 లో పేర్లు నమోదు చేసుకున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి,తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. “మన ఆరోగ్యం–మన ప్రభుత్వ ఆసుపత్రిలోనే భరోసా”కల్పించడం జరుగుతోందని వెల్లడించారు. క్యాన్సర్‌ను తొందరగా గుర్తించండి – జీవితం కాపాడుకోండి సాధ్యం అవుతుందని సూచించారు. ఈ7హెచ్చరిక సంకేతాలను గమనించండి: గాయం ఎక్కువ కాలం నయం కాకపోవడం,మూత్రం లేదా విసర్జనలో మార్పులు, అసా ధారణ రక్తస్రావం, ముద్దలు లేదా గడ్డలు ఏర్పడటం, మింగడం లేదా జీర్ణం చేయడంలో ఇబ్బంది , చర్మంలో మచ్చలు లేదా రంగు మార్పులు , నిరంతర దగ్గు లేదా గళం మార్పు ఈ లక్షణాలు గమనిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే GTGH క్యాన్సర్ విభాగాన్ని సంప్రదించండి అని వైద్యులు సూచించారు.

**- భారీ 10 కేజీల ట్యూమర్ విజయవంతంగా తొలగింపు**
**- డా.సమీరా నేతృత్వంలో వైద్య బృందం అరుదైన శస్త్రచికిత్స**

రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో బుధవారం (22.10.2025)నడా.సమీరా నేతృత్వంలోని వైద్య బృందం ఒక మహిళా రోగిపై అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో రోగి పొత్తికడుపులో ఉన్న సుమారు 10కిలోల బరువైన ట్యూమర్‌ను తొలగించారు.డా.సమీరాజి తెలిపిన ప్రకారం, కొత్త పేటకు చెందిన 78 సంవత్సరాల మహిళకు ఓవరీ ట్యూమర్ సమస్యఉండగా, రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో బుధవారం వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని, రోగి ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఈ అరుదైన శస్త్రచికిత్స ద్వారా GTGHలో అత్యాధునిక శస్త్రచికిత్సా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయనే విషయం మరోసారి రుజువైందన్నారు.డాసమీరా వైద్య బృందాన్ని పలువురు అభినందించడం జరిగింది. డా సమీరా నేతృత్వంలో వైద్యబృందం అరుదైన శస్త్రచికిత్స రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్‌జనరల్ హాస్పిటల్‌లో బుధవారం (22.10.2025)న డా.సమీరా నేతృత్వంలోని వైద్యబృందం ఒకమహిళారోగిపై అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.

ఈ ఆపరేషన్‌లో రోగి పొత్తికడుపులో ఉన్న సుమారు 10కిలోల బరువైన ట్యూమర్‌ను తొలగించారు.డా.సమీరాజి తెలిపిన ప్రకారం, కొత్త పేటకు చెందిన 78 సంవత్సరాల మహిళకు ఓవరీ ట్యూమర్ సమస్య ఉండగా,రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో బుధవారం వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని,రోగి ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఈ అరుదైన శస్త్రచికిత్స ద్వారా GTGHలో అత్యాధునిక శస్త్రచికిత్సా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయనే విషయం మరోసారి రుజువైందన్నారు.డా.సమీరా వైద్యబృందాన్ని పలువురు అభినందించడం జరిగింది.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారిణికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ రూ.1 లక్ష సహాయం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురంకు చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారిణి కారుమూరి నిహారికకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నిహారిక ప్రస్తుతం 8వ తరగతి చదువుతూ కిక్ బాక్సింగ్‌లో ఇంటర్నేషనల్ స్థాయిలో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన విషయం తెలిసిందే. బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందించారు. గతంలో కూడా నిహారికకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ రూ.30 వేలు సహాయం అందించి ప్రోత్సహించిన సంగతి తెలిసిందే. భవిష్యత్తులో జరిగే కామన్వెల్త్ పోటీల్లో భారతదేశానికి గోల్డ్ మెడల్ సాధించాలని ఆశీర్వదిస్తూ లక్ష రూపాయల చెక్కును ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ సత్యం వెల్లడించారు. అలాగే ఈనెల 28 నుంచి నవంబర్ 3 వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో కూడా నిహారిక గోల్డ్ మెడల్ సాధించాలని మంత్రి సుభాష్ ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల ద్రాక్షారామంలో జరిగిన ఫుడ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌లో ఆరు అవార్డులు అందుకున్న కాటే ధర్మేంద్రను కూడా మంత్రి సుభాష్, వాసం శెట్టి సత్యంలు ప్రత్యేకంగా అభినందించారు.

## దివిలి కిట్స్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

**- అభినందించిన కిట్స్ చైర్మన్ శ్రీనివాసరావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల కాకినాడలో జరిగినటువంటి అండర్–18 ఎబోవ్ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ కాంపిటిషన్‌లో పెద్దాపురం మండలం, దివిలి కిట్స్ కాలేజికి చెందిన విద్యార్థిని జె.జి.సుప్రజ (2వ బి.ఫార్మసి)కు గోల్డ్ మెడల్ సాధించడంతో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డా.వై.రత్నసింధు, డైరెక్టర్ సృజన్, విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించినవారిలో ఉన్నారు. దీనిలో భాగంగా ఈ విద్యార్థిని స్టేట్ లెవెల్ కాంపిటిషన్‌కు ఎంపికైనట్లు కళాశాల పిడి స్వామి తెలిపారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన ఎంపీడీవో



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎంపీడీవో కే.వీ. సూర్యనారాయణ బుధవారం మండలంలోని దివిలి గ్రామంలో గల కాలేజీ హాస్టళ్లను మండల ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు రోజూ అందుతున్న వసతులు, భోజనం, పరిశుభ్రత తదితర అంశాలను, వంటశాలలను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. హాస్టళ్లలోని వాతావరణం, పరిశుభ్రత, విద్యార్థుల అవసరాలు వంటి అంశాలపై వారు విడివిడిగా విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ తనిఖీలో మండల జేఈ యు.వై. రత్నం, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీరామ్, పంచాయతీ సెక్రెటరీ నక్కపంచాయతీ సెక్రెటరీ నక్క సత్యనారాయణమూర్తి ఆయా హాస్టళ్ల హెచ్ డబ్ల్యు ఓ చాముండేశ్వరి, సిబ్బంది, ఎల్ ఎం హెచ్ పి. తదితరులు పాల్గొన్నారు.